స్వచ్ఛదనం-పచ్చదనం షురూ

నవాబుపేట : చించల్‌పేటలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు ఉపాధ్యాయులు

- పలు చోట్ల ర్యాలీలు, మానవహారాలు, శ్రమదానం
- పరిశుభ్రత, పచ్చదనంపై అవగాహన
- చేపట్టిన పారిశుధ్య పనులు, నాటిన మొక్కలు
- గ్రామ సభల నిర్వహణ

వికారాబాద్ జిల్లావ్యాప్తంగా సోమవారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా పలు చోట్ల ఉపాధ్యాయులు, విద్యార్థులతో ర్యాలీలు నిర్వహించారు. మానవహారాలు ఏర్పాటు చేశారు. శ్రమదానం చేశారు. మొక్కలు నాటారు. పరిశుభ్రత, పచ్చదనంపై అవగాహన కల్పించారు. ప్రతిజ్ఞ చేయించారు. గ్రామ సభలు నిర్వహించి సమస్యలపై ప్రజలతో చర్చించారు. పారిశుధ్య పనులు చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు మాట్లాడుతూ.. పచ్చదనం పెంపుతో భావితరాలకు చక్కటి పర్యావరణాన్ని అందించాలన్నారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఇంటింటికీ మొక్కలను పెంచుకోవాలన్నారు. పరిశుభ్రతే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి సత్ఫలితాలను సాధించే దిశగా ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని సిబ్బందిని హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్లు, కమిషనర్లు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, మండల ప్రత్యేకాధికారులు, గ్రామపంచాయతీల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

- వికారాబాద్ జిల్లా న్యూస్ నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ

బొంరాస్‌పేట : నాందార్‌పూర్‌లో గామస్తులతో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి రాంరెడ్డి

దోమ : హనుమాన్ కూడలిలో మానవహారం నిర్వహిస్తున్న విద్యార్థులు

వికారాబాద్ : అవగాహన ర్యాలీలో మున్సిపల్ చైర్‌పర్సన్, మున్సిపల్ కమిషనర్

కులకచర్ల : బండవెల్కిచర్ల ఆశ్రమ పాఠశాలలో మొక్కలు నాటుతున్న విద్యార్థులు

పరిగి : సుల్తాన్‌పూర్‌లో ర్యాలీలో మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్ తదితరులు

బంట్వారం : తొర్మామిడిలో ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

పెద్దేముల్ : కందనెల్లిలో పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్న తాండూరు డీఎల్పీవో

పూడూరు : సోమన్‌గుర్తిలో గ్రామసభలో పాల్గొన్న మండల ప్రత్యేక అధికారి డీపీవో జయసుధ

మర్పల్లి : పట్లూర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

'బుగ్గ'లో ప్రత్యేక పూజలు

శ్రావణ మాసం సందర్భంగా వికారాబాద్‌లోని బుగ్గ రామలింగేశ్వరస్వామి ఆలయానికి భక్తులు తరలివచ్చారు. వీర శైవ సమాజం ఆధ్వర్యంలో అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. వికారాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల శివలింగానికి ప్రత్యేక పూజలు చేశారు.
- వికారాబాద్, ఆగస్టు 5

బీమాతో రైతు కుటుంబాలకు ధీమా

రైతు బీమాతో రైతు కుటుంబాలకు ధీమాగా ఉంటుందని ఏఈవో నీరజ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయంలో ఆఖరి రోజు రైతు బీమా దరఖాస్తులను స్వీకరించారు. - మర్పల్లి, ఆగస్టు 5

బ్యాగులు పంపిణీ

దుద్యాల మండలం పోలేపల్లి పాఠశాలలోని విద్యార్థులకు వారు పాదరక్షలు, బ్యాగులు, యోగా మ్యాట్లు పంపిణీ చేస్తున్న ఆశ్రయ సంస్థ ఫీల్డ్ ఆఫీసర్ అంజాద్ హుస్సేన్ - బొంరాస్‌పేట, ఆగస్టు 5

పంట పొలంలో తోవ కావాలనడం తగదు

బంట్వారం, ఆగస్టు 5 : నక్క బాటను కాదని, కొందరు పంట పొలం నుంచి తోవ కావాలనడం తగదని రైతు పుష్పలతారెడ్డి వాపోయారు. సోమవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. రెండు రోజుల క్రితం మండల పరిధిలోని బస్వాపూర్ గ్రామ రైతులు కొందరు పొలాలకు వెళ్లే రోడ్డు కబ్జా చేశారని స్థానిక పోలీస్ స్టేషన్‌లో తప్పుడు ఫిర్యాదు చేశారన్నారు. ఈ విషయంలో తనను గత కొన్నేండ్లుగా గ్రామస్తులు వేధిస్తున్నారన్నారు. ఇప్పటికే ఈ విషయమై హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయడం జరిగిందన్నారు. కోర్టు స్టే ఇచ్చినా తిరిగి ఇలాంటి చర్యలకు పాల్పడడం తగదన్నారు. ప్రస్తుతం పొలంలో చేతికొచ్చిన పంటను కోసుకొనివ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా అధికారులు స్పందించి, తనకు అన్యాయం జరుగకుండా చూడాలని ఆమె కోరారు.

పూడూరు తహసీల్దార్‌గా భరత్

పూడూరు, ఆగస్టు 5 : పూడూరు తహసీల్దార్‌గా భరత్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో పనిచేసిన తహసీల్దార్ రమాదేవి సంగారెడ్డికి వారం రోజుల క్రితం బదిలీపై వెళ్లారు. మహబూబ్‌నగర్ జిల్లా కోయిలకొండ తహసీల్దార్ భరత్ పూడూరు తహసీల్దార్‌గా వచ్చారు. గతంలో డిప్యూటీ తహసీల్దార్‌గా పనిచేసిన మోహన్ కొడంగల్‌కు బదిలీపై వెళ్లగా.. ఆయన స్థానంలో హైదరాబాద్ జిల్లా నుంచి కిశోర్ డిప్యూటీ తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించారు. సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న శ్రావ్యకు ప్రమోషన్‌పై ఆర్ఐగా స్థానిక తహసీల్దార్ కార్యాలయంలోనే ఉన్నతాధికారులు నియమించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ భరత్ మాట్లాడుతూ.. రైతులు సమస్యలను నేరుగా వివరించి పరిష్కరించుకోవాలన్నారు. రైతులు, ప్రజాప్రతినిధులు సహకరిస్తే మండల పరిధిలోని భూ సమస్యలను పూర్తిగా పరిష్కరిస్తానన్నారు.

బంట్వారం తహసీల్దార్‌గా విజయ్‌కుమార్

బంట్వారం, ఆగస్టు 5 : బంట్వారం నూతన తహసీల్దార్‌గా విజయ్‌కుమార్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ తహసీల్దార్‌గా పనిచేసిన ప్రవీణ్‌కుమార్ హైదరాబాదుకు బదిలీ కాగా.. ఈయన స్థానంలో దౌల్తాబాద్ మండలంలో పనిచేసిన విజయ్‌కుమార్ ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూజజ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవ చేస్తానని చెప్పారు. ప్రజలు తమకున్న సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని ఆయన చెప్పారు. సాధ్యమైనంతవరకు వాటిని పరిష్కరిస్తానని తెలియజేశారు.

ప్రజావాణిలో దరఖాస్తుల స్వీకరణ

మర్పల్లి ప్రజావాణిలో దరఖాస్తులను స్వీకరిస్తున్న ఎంపీడీవో రాజమల్లయ్య

మర్పల్లి, ఆగస్టు 5 : మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో రెండు దరఖాస్తులు స్వీకరించామని ఎంపీడీవో రాజమల్లయ్య తెలిపారు. మర్పల్లి మండల కేంద్రానికి చెందిన వారు రెవెన్యూకు సంబంధించిన 2 దరఖాస్తులు వచ్చాయని.. వాటిని సంబంధిత రెవెన్యూ అధికారులకు పంపించి సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ మునిరొద్దీన్, ఎంఈవో విద్యాసాగర్, ఏపీఎం మధుకర్, అధికారులు పాల్గొన్నారు.

పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలు పరిష్కరిస్తాం

మర్పల్లి తహసీల్దార్ మునిరొద్దీన్

మర్పల్లి, ఆగస్టు 5 : పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను పరిష్కరిస్తామని నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్ మునిరొద్దీన్ అన్నారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. మండలంలోని భూ సమస్యలకు సంబంధించి కొన్నేండ్లుగా విరాసత్, మ్యుటేషన్‌లకు సంబంధించి పెండింగులో ఉన్నాయని, 2022 సంవత్సరానికి సంబంధించిన ఫైళ్లను కలెక్టరేట్‌కు పంపినట్లు తెలిపారు. 2023కు సంబంధించిన ఫైళ్లకు సంబంధించి కార్యాలయ సిబ్బంది సహాయ సహకారాలతో సమస్యలను పరిష్కరిస్తామన్నారు. పనుల కోసం ఎవరైనా సిబ్బంది ప్రజలు, రైతులను డబ్బులు డిమాండ్ చేసినట్లు తెలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

మత్తు పదార్థాల వినియోగంతో భవిష్యత్తు అంధకారం

అవగాహన సదస్సులో రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్

నాగిరెడ్డిగూడలో అవగాహన సదస్సులో మాట్లాడుతున్న డీసీపీ శ్రీనివాస్

మొయినాబాద్, ఆగస్టు 5 : మత్తు పదార్థాల వినియోగంపై యువత తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నదని, వాటికి దూరంగా ఉండాలని రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండల పరిధి నాగిరెడ్డిగూడలో మొయినాబాద్ ఇన్‌స్పెక్టర్ పవన్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో వివిధ అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డీసీపీ గ్రామ పెద్దలతో ఇష్టాగోష్టిగా మాట్లాడి వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. గ్రామాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకుంటే.. పోలీసు బందోబస్తు ఉన్నంతగా ఉంటుందని పేర్కొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా, దొంగతనాలు జరిగినా తొందరగా గుర్తించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఎంత సాంకేతిక పరిజ్ఞానం పెరిగితే అంత సైబర్ నేరాలు కూడా జరుగుతున్నాయని తెలిపారు. ఆన్‌లైన్ లింక్‌లు వస్తే ఎవరు కూడా వాటిని ఓపెన్ చేయవద్దని.. దానివల్ల చాలా నష్టం జరుగుతుందని చెప్పారు. బ్యాంక్‌ల నుంచి ఫోన్ చేస్తున్నాం, ఓటీపీ చెప్పండి అని కొందరు గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్‌లు చేస్తుంటారని.. ఓటీపీ చెప్పరాదని సూచించారు. రానున్న పంచాయతీ ఎన్నికల్లో జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉందని, నిబంధనలను ఎవరు అతిక్రమించినా చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో చేవెళ్ల ఏసీపీ కిషన్, ఇన్‌స్పెక్టర్ పవన్‌కుమార్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ అర్జున్, నాయకులు సంజీవరెడ్డి, మనోజ్‌కుమార్, జ్ఞానేశ్వర్, వెంకటేష్, అశోక్‌యాదవ్ పాల్గొన్నారు.


సభ్యత్వాన్ని అందజేస్తున్న పీఆర్‌టీయూ టీజీ జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్‌నాథ్

అదనంగా పదోన్నతులు ఇప్పించిన ఘనత పీఆర్‌టీయూదే..

పరిగి, ఆగస్టు 5 : రాష్ట్రవ్యాప్తంగా 1800 మంది ఉపాధ్యాయులకు అదనంగా పదోన్నతులు ఇప్పించిన ఘనత పీఆర్‌టీయూ టీజీదేనని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్‌నాథ్ పేర్కొన్నారు. సోమవారం పీఆర్‌టీయూ టీజీ సభ్యత్వ నమోదు వారోత్సవాల్లో భాగంగా పరిగిలో సభ్యత్వాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లెఫ్ట్ ఓవర్ వెకెన్సీలు మిగిలిపోయిన వాటిని పూర్తిస్థాయిలో పెండింగ్‌లో ఉంచాలనుకున్న సందర్భంలో అదనంగా పదోన్నతులు తమ సంఘం ఇప్పించిందన్నారు. పీఆర్‌టీయూ టీజీ ఎల్లప్పుడూ ఉపాధ్యాయుల పక్షాన నిలుస్తుందని చెప్పారు. ప్రభుత్వం వెంటనే పెండింగ్‌లో ఉన్న బకాయిలు చెల్లించి 50 శాతం పీఆర్‌సీ ఫిట్‌మెంట్ ప్రకటించాలని కోరారు. బీఈడీ అర్హత కలిగిన ఉపాధ్యాయులకు పీఎస్‌హెచ్‌ఎం పోస్టు కల్పించాలన్నారు. పదివేల పీఎస్ హెచ్‌ఎం పోస్టులు ప్రభుత్వం వెంటనే ప్రకటించాలన్నారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంలు శంకర్, అంజయ్య, రమాపతి, పీఆర్‌టీయూ మండల టీజీ అధ్యక్షుడు శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, సభ్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు అనేది సర్వసాధారణమని ధారూరు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి నర్సింహులు అన్నారు. సోమవారం ధారూరు మండల పరిధిలోని మోమిన్‌కలాన్ గ్రామపంచాయతీ కార్యదర్శి పూర్ణిమ బదిలీపై వెళ్తున్న సందర్భంగా గ్రామస్తులు, గ్రామస్థాయి నాయకులు, అధికారులతో కలిసి సన్మానించారు. - ధారూరు, ఆగస్టు 5

నేడు పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన

బంట్వారం, ఆగస్టు 5 : మండల పరిధిలోని బొపునారం గ్రామంలో నూతనంగా నిర్మించిన పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం మంగళవారం నిర్వహించనున్నట్లు మాజీ ఎంపీపీ ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు సంజీవ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం సుప్రభాత సేవ, ధ్వజారోహణం, గణపతి పూజ, దేవత విగ్రహాల ప్రతిష్ఠాపన అనంతరం బోనాల ఊరేగింపు తదితర కార్యక్రమాలు ఉంటాయన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
★ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-325783-All
గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఘనంగా ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

తాండూరు/పూడూరు/కులకచర్ల ఆగస్టు 5 : పూడూరు మండలం మన్నెగూడ చౌరస్తాలోతాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకులు నిర్వహించారు. తాండూరులో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనకు వచ్చిన మంత్రి శ్రీనివాస్‌రెడ్డి, స్పీకర్ ప్రసాద్‌కుమార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఆనందం, పీఏసీఎస్ చైర్మన్ సతీష్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు సురేందర్, శ్రీనివాస్ రెడ్డి, అబ్బాస్, శ్రీనివాస్, గంగాధర్‌గౌడ్, భాస్కర్‌రెడ్డి, బాలమణితో కలిసి ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డిని సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

తాండూరులో..

మనోహర్‌రెడ్డి జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సింగ్ నాయక్, మత్స్య సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు బందయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య పాల్గొన్నారు.

కులకచర్లలో..

కులకచర్ల మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో మనోహర్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలను పీఏసీఎస్ సిబ్బంది, రైతులు నిర్వహించారు. డీసీసీబీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో తమ పీఏసీఎస్ అభివృద్ధికి కృషిచేసిన గొప్ప వ్యక్తి బయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆపీఏసీఎస్ సీఈవో బక్కారెడ్డి, డైరెక్టర్ల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్లు, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

పంజాబ్ నేషనల్ బ్యాంక్ ...భరోసా కా ప్రతీక! | పంజాబ్ నేషనల్ బ్యాంక్ ...విశ్వాసానికి ప్రతీక!
సర్కిల్ ఆఫీస్, జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్, రీజెన్సీ ప్లాజా, (1వ అంతస్తు), ఫ్లాట్ నం.3, ఇం.నం. 7-1-450/RP/3/1/A, మైత్రివిహార్ ఏరియా, అమీర్‌పేట్, హైదరాబాద్- 500016. E-MAIL- cohydgad@pnb.co.in
కార్యాలయం కొరకు ఆవరణ కావలెను
పంజాబ్ నేషనల్ బ్యాంక్ వారికి శంకర్‌పల్లి, రంగారెడ్డి జిల్లా నందు సిద్ధంగా ఉన్న చక్కగా నిర్మించిన ఆవరణ బ్యాంక్ మరియు ఎటియం కొరకు మొత్తంగా (1200 చ॥అ॥ నుండి 1600 చ॥అ॥ల వరకు) కార్పెట్ ఏరియా కలిగిన ఉన్న భవనము లీజు/అద్దె ప్రాతిపదికన కావలెను. ప్రాంగణము గ్రౌండ్ ఫ్లోర్ గల భవనమునకు ప్రాధాన్యత కలదు మరియు ప్రాంగణం మొదటి అంతస్తులో ఉన్న యెడల లిఫ్ట్ సౌకర్యం తప్పనిసరిగా ఉండవలెను.
ఆఫర్ చేసిన ఆవరణకు చట్టబద్ధమైన అధికారుల నుండి అన్ని క్లియరెన్స్ సర్టిఫికెట్లు ఉండవలెను. ఆసక్తి గల స్థల యజమానులు/నమోదిత పవర్ ఆఫ్ అటార్నీ కలవారు తక్షణమే అందుబాటులో ఉన్న ప్రాంగణాలను దీర్ఘకాలికంగా లీజుకు ఇవ్వడానికి సిద్ధంగా ఉండి లీజు ప్రాంగణంను 15 సంవత్సరాల పాటు ఇవ్వడానికి వారి ఆఫర్లును సూచించిన నాటికి పంపవచ్చును. అవసరమైన ఫార్మాట్‌లను బ్యాంక్ వెబ్‌సైట్ www.pnbindia.in నందు లేదా కార్యాలయ పని వేళల్లో పై చిరునామా నుండి పొందగలరు. పూర్తి ఆఫర్‌ను సక్రమంగా సీలు మరియు సంతకం చేసి 12.08.2024 సా॥ 3.00 గంటల సమయం లోపు పైన తెలుపబడిన చిరునామాకి పంపగలరు. బ్యాంక్ ద్వారా ఎటువంటి బ్రోకరేజీ చెల్లించబడదు. బ్యాంక్ అభీష్టం మేరకు ఏదైనా లేదా అన్ని ఆఫర్లను ఎటువంటి కారణాలు తెలియజేయకుండా అంగీకరించే/తిరస్కరించే హక్కుకలదు.
తేది: 06.08.2024 | సం/- సర్కిల్ హెడ్

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి తాండూర్/కొడంగల్ ఇబ్రహీంపట్నం/మహేశ్వరం } 80966 77668 : 80966 77962